మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 192
పేజీలు : 3

మంగళవారం 10 ఫిబ్రవరి, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ





## టీ మీడియా క్యాలెండర్ ఆవిష్కరణ

**టీ మీడియా, ఫిబ్రవరి 9, చిన్నంబావి:**

చిన్నంబావి మండల కేంద్రంలోని తాహాశీల్దార్ కార్యాలయంలో టీ - మీడియా క్యాలెండర్ తాహాశీల్దార్ శ్రీనివాసులు అవిస్కరించారు. ఈ సందర్భంగా తాహాశీల్దార్ మాట్లాడుతూ మండలంలో ఉన్న అనేక సమస్యలను. మంచి మంచి కథనాలను టీ మీడియా తెలుగు దినపత్రికలో ప్రచురించి ప్రజల ఆదరాభి మన్నలను పొందాలన్నారు. ప్రజలకి ప్రభుత్వానికి మధ్య వారిదిగా పాత్రికేయులు పత్రికలలో మంచి కథనాలు అందించి పాఠకుల మన్నలను పొందాలన్నారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టీ మీడియా తెలుగు దినపత్రిక పాత్రికేయులు రమేష్ నాయుడు, వివిధ పత్రికల విలేకరులు యస్. శ్రీనివాసులు తగరం కురుమయ్య బీ. జయ రాములు కే.శివకృష్ణ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేతలు గెలిస్తే అభివృద్ధి చేస్తారా?



## మున్సిపల్ ఎన్నికల్లో త్రిముఖ పోరు

## సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశం



**టీ మీడియా, ఫిబ్రవరి 9,హైదరాబాద్ బ్యూరో :**

భవిష్యత్‌ను ఆలోచించుకొని మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. జూబ్లీహిల్స్? నివాసంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల్లో త్రిముఖ పోరు జరుగుతుందని తెలిపారు. 12 ఏళ్లుగా కేంద్రంలో ఉన్న బీజేపీ తెలంగాణకు ఏమైనా ప్రాజెక్టులు మంజూరు చేశారా? అడిగారు. పాలమూరు-రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా చేస్తామని మోదీనే స్వయంగా హామీ ఇచ్చారని గుర్తు చేశారు. హామీలు అమలు గురించి చెప్పట్లేదని, మోదీని చూసి ఓటేయాలని బీజేపీ నేతలు అడుగుతున్నారని అన్నారు.

**బండి సంజయ్ మాటమార్చారు**

: మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారానికి వచ్చిన మహారాష్ట్ర సీఎం ఫడణవీస్ మనల్ని అవమానించారని, మనల్ని అవమానించి తర్వాత ఓటు వేయాలని ఫడణవీస్ కోరారని, వరదల్లో నీటమునిగిన వస్తువులన్నీ తిరిగిస్తామని జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బండి సంజయ్ హామీ ఇచ్చారని, కేంద్రం నుంచి నిధులు తెచ్చి వస్తువులన్నీ తిరిగిస్తామని బండి సంజయ్ ప్రకటించారని వెల్లడించారు. బండి సంజయ్ హామీలను నమ్మి జీహెచ్ఎంసీలో 50 మంది బీజేపీ కార్పొరేటర్లను గెలిపించారని, ఎన్నికలయ్యాక అడిగితే వస్తువులకు బీమా ఉంటుందని బండి సంజయ్ మాటమార్చారని విమర్శించారు. బీమా డబ్బులు వచ్చేదానికి బండి సంజయ్ రికమెండేషన్ ఎందుకో? ప్రశ్నించారు. బండి సంజయ్ మాటలు సత్రం భోజనానికి పెద్దారెడ్డి రికమెండేషన్ అన్నట్లుందని ఎద్దేవా చేశారు.

**మోదీ ఒత్తిడి చేసి ఏపీకి తరలించారు**

ఎన్నికలొచ్చాక మళ్లీ కేంద్రం నిధులు తెస్తామని కిషన్‌రెడ్డి చెబుతున్నారని, తెలంగాణకు లక్షల కోట్లు ఇచ్చామని బీజేపీ నేతలు చెబుతున్నారని, బీజేపీ నేతల ప్రకటనపై సీఎస్‌ను అడిగానని, మనం రూపాయి చెల్లిస్తే కేంద్రం 42 పైసలు ఇస్తుందని చెప్పారని సీఎం తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలకు బీజేపీ తీవ్ర అన్యాయం చేస్తుందని, బిహార్ ఒక్క రూపాయి పన్ను చెల్లిస్తే రూ.6.16పైసలు కేంద్రం తిరిగి చెల్లిస్తుందని విమర్శించారు. తెలంగాణకు అన్యాయం జరుగుతున్నప్పుడు ఏరోజైనా కిషన్‌రెడ్డి, బండి సంజయ్ మాట్లాడారా? నిలదీశారు.మనకు అదనంగా ఇవ్వాల్సిన అవసరం లేదని, మనం చెల్లించిన నిధులు తిరిగిస్తే చాలని అన్నారు. కేంద్రానికి వచ్చే పన్నుల్లో దక్షిణాది రాష్ట్రాలే 40 శాతానికి పైగా చెల్లిస్తున్నాయని, మన రాష్ట్రానికి వచ్చిన ఐటీఐఆర్ ప్రాజెక్టును రద్దు చేశారని, హైదరాబాద్‌కు వచ్చిన సెమీకండక్టర్ ప్రాజెక్టును మోదీ ఒత్తిడి చేసి ఏపీకి తరలించారని, కేంద్రం తన విచక్షణను ఉపయోగించి చేయాల్సిన పనులను తెలంగాణకు ఇవ్వలేదని ఆరోపించారు. కుంభమేళాకు వేల కోట్లు నిధులు ఇస్తారని, తెలంగాణలో జరిగే సమ్మక్క-సారక్క జాతరకు, గోదావరి పుష్కరాలకు నిధులు ఇవ్వరని, తెలంగాణకు కేంద్రం ఏదైనా ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చిందని కిషన్‌రెడ్డి చెప్పగలరా? ప్రశ్నించారు.

**మోదీకి ఏం సంబంధం ఉంది :**

ఖమ్మం, హైదరాబాద్ వరదలొచ్చినప్పుడు ఒక్క రూపాయి అదనంగా సాయం చేశారా? అని ప్రశ్నించారు. తాము కట్టిన రూపాయిలో 42 పైసలు ఇస్తున్నారా? మీరు అదనంగా ఇచ్చింది ఏంటి? అని అడిగారు. మోదీని చూసి ఓటేయాలని బీజేపీ నేతలు అడుగుతున్నారని, అసలు మున్సిపల్ ఎన్నికలకు మోదీకి ఏం సంబంధం ఉందని నిలదీశారు.

**అసదుద్దీన్ పేరు లేకుండా**

బీజేపీ నేతలకు దేవుడు అసదుద్దీన్ ఓవైసీ అని, బీజేపీ నేతలు రాముడి పేరు చెబుతారు కానీ వాళ్లు దండం పెట్టుకునేది అసదుద్దీన్‌కేనని, అసదుద్దీన్ పేరు లేకుండా బీజేపీ నేతల ప్రచారం ఉండదని, రాముడి పేరు ఎన్నిసార్లు తలుచుకుంటారో అసదుద్దీన్ పేర్లు అన్నిసార్లు తలుచుకున్నారని ఎద్దేవా చేశారు. అసదుద్దీన్‌ను అల్లావుద్దీన్ అద్భుత దీపంగా మార్చుకొని ఓట్లు అడుగుతున్నారని, అసదుద్దీన్ దుర్మార్గుడు అయితే మీ ప్రభుత్వమే ఉంది కదా చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. మతరాజకీయాల ద్వారా బీజేపీ రాజకీయ మనుగడ సాధిస్తుందని వివర్శించారు.

"బీఆర్ఎస్ నేతలు దోపిడీకి అలవాటుపడ్డారు. గతంలో సహజవనరులను కూడా దోచుకున్నారు. ఆఖరికి భార్యభర్తలు మాట్లాడుకునే టెలిఫోన్ సంభాషణలను కూడా వదల్లేదు. వాళ్ల పైశాచిక ఆనందానికి ఫోన్‌ట్యాపింగ్ చేసి బెదిరించి డబ్బులు వసూలు చేశారు. బీఆర్ఎస్ నేతలు విచారణకు వెళ్లేటప్పుడు ఏదో యుద్ధానికి వెళ్తున్నట్లు వచ్చారు."- రేవంత్ రెడ్డి, సీఎం

**అన్ని సదుపాయాలు తీసుకుంటూ సభకు రారా? :**

పదేళ్లలో అన్ని పదవుల్లో బీఆర్ఎస్ నేతలే ఉన్నారని, వార్డు మెంబర్ నుంచి పార్లమెంట్ మెంబర్ వరకు బీఆర్ఎస్ నేతలే ఉన్నారని రేవంత్ రెడ్డి తెలిపారు. మున్సిపాల్టీల్లో సమస్యలు పరిష్కరించాలంటే బీఆర్ఎస్‌కు ఓటేయాలని అడుగుతున్నారని, పదేళ్లు బీఆర్ఎస్సే అధికారంలో ఉండి ఇప్పుడు సమస్యలు పరిష్కారం కావాలంటే తమకు ఓటేయమనడం ఏంటి? అని నిలదీశారు. బీఆర్ఎస్ హయాంలో డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చారా?, రేషన్‌కార్డులు ఇచ్చారా? బీఆర్ఎస్ హయాంలో ఉద్యోగాలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో ఏం చేయకుండా ఇప్పుడు మళ్లీ గెలిపిస్తే పొడుస్తాం అంటున్నారని, కేసీఆర్ ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారని, సభకు వచ్చి సమస్యలు ప్రస్తావించారా?, ప్రభుత్వం ఇచ్చే అన్ని సదుపాయాలు తీసుకుంటూ సభకు రారా? ఒకవేళ రేపు మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నేతలు గెలిస్తే వాళ్లు అభివృద్ధి చేస్తారా? అడిగారు. ఓటు అడిగేందుకు బీఆర్ఎస్‌కు అధికారం ఉందా? అని, బీఆర్ఎస్ నేతలది అహంకారం, విషం, రెచ్చగొట్టే ప్రసంగాలని వివర్శించారు.

**ఏ ఒక్కరు నిర్లక్ష్యం చేయకుండా చూడాలి**

ఉదయం పార్టీ ముఖ్య నేతలతో జూమ్‌లో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి పార్లమెంటు నియోజక వర్గాల వారీగా తాజా రాజకీయ పరిణామాలపై ఆరా తీశారు. రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, డీసీసీ అధ్యక్షులు, ప్రభుత్వ సలహాదారులు మున్సిపల్ ఎన్నికలపై సంబంధించి జరిగిన జూమ్ సమావేశంలో పాల్గొన్నారు. ప్రతి ఓటరు పోలింగ్ స్టేషన్‌కు వచ్చి ఓటు వేసేటట్లు స్థానిక నాయకత్వం చొరవ చూపాలని సీఎం దిశానిర్దేశం చేశారు.దాదాపు రెండుగంటలు కొనసాగిన జూమ్ సమావేశంలో పోల్? మేనేజ్?మెంట్?పై దృష్టి సారించారు. వివిధ సంస్థలతో నిర్వహింప చేసిన సర్వేలతో పాటు డీసీసీ అధ్యక్షుల నివేదికలు, నిఘా వర్గాల సమాచారం ఆధారంగా పార్టీకి ప్రతికూలంగా ఉన్న మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఇవాళ, రేపు స్థానిక నాయకత్వం ఓటర్లకు అందుబాటులో ఉండాలని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## బడ్జెట్ భారత్ కోసమా.? అమెరికా కోసమా...?

- అఖిలేశ్ యాదవ్ విమర్శలు



**టి మీడియా,ఫిబ్రవరి 9 ,ఢిల్లీ బ్యూరో :**

భారత్?- అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం విషయంలో కేంద్రంపై సమాజ్?వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వం భారత్ మార్కెట్‌ను కేంద్రం అమెరికాకు అప్పగించిందని, అలాగే 'మేక్ ఇన్ ఇండియా' స్ఫూర్తిని వదిలేసిందని ఆరోపించారు. ఓ వార్త సంస్థతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ప్రాథమిక ఆర్థిక అంశాలపై చర్చించాలనుకోవడం లేదు. మీరు(బీజేపీ) అమెరికాకు 500 బిలియన్ల డాలర్ల విలువైన భారత్? మార్కెట్?ను అప్పగించారు. మీ 'మేక్ ఇన్ ఇండియా' సింహం తుప్పు పట్టిపోయింది. ఇది వీర్ సావర్కర్‌పై చర్చించే సమయం కాదు. అలా చేస్తే చరిత్రలోని అనేక పేజీలు తిరగేయాలి. ఇక ఈ బడ్జెట్ అమెరికా కోసం చేసారా? లేదా భారత్? కోసం రూపొందించారా? ప్రతి విమానాశ్రయంలో మీరు చిరుధాన్యాల ప్రకటనలు పెడుతున్నారు. కానీ అదే సమయంలో వాటిని విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. మనం మన జంతువులకు కూడా తిండి పెట్టలేమా?' అని అఖిలేశ్ యాదవ్ ప్రశ్నించారు.


**పశుగ్రాసం దిగుమతులపై ఆందోళన**

పశుగ్రాసం దిగుమతుల వల్ల స్థానిక పరిశోధనా సంస్థలు, గ్రామీణ జీవనోపాధి దెబ్బతింటోందని అఖిలేశ్ విమర్శించారు. 'ఝాన్సీలో గ్రాస్‌ల్యాండ్ అండ్ ఫోడర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఉంది. పశువుల పాల ఉత్పత్తి పెరగడానికి, నాణ్యత మెరుగుపడటానికి, కొవ్వు శాతాన్ని పెంచడానికి ఏ మేత మంచిదో పరిశోధన చేయడం వారి పని. కానీ మీరు పశుగ్రాసాన్ని విదేశాల నుంచి దిగుమతి చేసుకుని ఆ ప్రయత్నాన్ని నాశనం చేస్తున్నారు. దీని వల్ల పాడి పరిశ్రమలో ఉన్న వెనుకబడిన వర్గాలు, దళితులపై ప్రభావం పడుతుంది. బీజేపీ నాయకుల్లో ఎవరూ పాలు ఉత్పత్తి చేయరు. అంతా వెనుకబడిన వర్గాలు, దళితులే చేస్తారు. బీజేపీ నేతలు పెద్ద భూస్వాములు. అందుకే ముందు మార్కెట్‌ను చైనాకు ఇచ్చారు, ఇప్పుడు అమెరికాకు ఇచ్చారు' అని అఖిలేశ్ యాదవ్ అన్నారు.

## స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానానికి విపక్షాల యోచన

- రాహుల్‌కు ఛాన్స్ ఇవ్వనందుకే!

**టి మీడియా,ఫిబ్రవరి 9 ,ఢిల్లీ బ్యూరో :**



లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని విపక్ష ఎంపీలు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణె పుస్తకంపై రాహుల్ గాంధీనిమాట్లాడనివ్వనందుకు నిరసనగానే ఇలా చేస్తున్నట్లు సమాచారం. ఇంకా పబ్లిష్ కాని ఎంఎం నరవణె పుస్తకంపై సభలో మాట్లాడేందుకు రాహుల్‌కు అవకాశాన్ని ఇచ్చేది లేదని ఓంబిర్లా తేల్చి చెప్పారు. దీంతో పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై, లోక్‌సభలో జరిగిన చర్చలో మాట్లాడే అవకాశాన్ని విపక్ష నేత రాహుల్ గాంధీ కోల్పోయారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తున్న విపక్షాలు స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం.ఫిబ్రవరి 5న సాయంత్రం పార్లమెంటును ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. అయితే అదే రోజు ఉదయం స్పీకర్ ఓంబిర్లా కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రసంగించేందుకు పార్లమెంటుకు రావొద్దని తాను ప్రధాని మోదీని కోరానని ఆయన సభలో చెప్పారు. కొంతమంది కాంగ్రెస్ ఎంపీలు ప్రధాని మోదీ సీటు వద్దకు వెళ్లి, ఆయనతో అమర్యాదగా ప్రవర్తించాలని ప్లాన్ చేస్తున్నారనే

మిగతా 3లో..

## బిజినెస్'కు అడ్డుపడే చట్టాలను సవరిద్దాం

- సీఎం చంద్రబాబు
- లక్ష్యాలు పూర్తి చేసే విషయంలో రాజీలేదు

**టి మీడియా, ఫిబ్రవరి 9, అమరావతి బ్యూరో :**




సచివాలయంలో సీఎం అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శులు భేటీ అయ్యారు. ఈ సమీక్షలో జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు వర్చువల్?గా పాల్గొన్నారు. జీఎస్‌డీపీ వృద్ధిరేటు, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాల్లో భాగంగా సమీక్ష నిర్వహించారు. ఈ నేపథ్యంలో పది సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖలు, కేంద్ర ప్రాయోజిత పథకాల యాక్షన్ ప్లాన్‌పై సీఎం సమీక్షించారు. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, పీపీపీ ప్రాజెక్టుల పురోగతిపై చర్చించారు. రియల్ టైమ్ గవర్నెన్స్‌లో భాగంగా సాంకేతికత వినియోగంపై, అవేర్, డేటా లేక్, పాలనలో ఏఐ టూల్స్ వినియోగంపై సీఎం దిశానిర్దేశం చేశారు. యువతకు నైపుణ్యాభివృద్ధి, వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్ విధానం అమలు విధానం, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సహా రాష్ట్రంలో శాంతిభద్రతలపై సమీక్షించారు. 2026-27లో శాఖల కార్యాచరణ, లక్ష్యాలపై సీఎం దిశానిర్దేశం చేశారు.

**రెండేళ్లలో క్వాంటం కంప్యూటర్లు**

రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తయారు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు సీఎం తెలిపారు. ప్రపంచం గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ వైపు మళ్లుతోందని, అమరావతి కేంద్రంగా రెండేళ్లలో క్వాంటం కంప్యూటర్లు ఇక్కడి నుంచే తయారు చేస్తామని, ప్రపంచానికి అందిస్తామని సీఎం ఆశభావం వ్యక్తం చేశారు. ఏఐ, క్వాంటం కంప్యూటర్లు, డేటా సెంటర్లతో పెనుమార్పులు వస్తాయన్నారు. ప్రతినెలా 8న కేపీఐల ఆధారంగా జీఎస్‌డీపీ రూపొందించాలని అధికారులుకు సూచించారు. 2019-24 మధ్య ఆర్థిక క్రమశిక్షణ దెబ్బతీశారన్న చంద్రబాబు, జీతాలు కూడా మొదటి తేదీకి ఇవ్వలేని పరిస్థితి ఉండేదని దుయ్యబట్టారు. ఇప్పుడు జీతాల చెల్లింపులను గాడిలో పెట్టడంతో పాటు సూపర్ సిక్స్ పథకాలు కూడా అమలు చేయాల్సి ఉందని తేల్చిచెప్పారు. అల్లూరి జిల్లాలో లంబసింగి కుంకుమ పువ్వు ఉత్పత్తి అయితే అది దేశవ్యాప్త న్యూస్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏలూరు దగ్గర కోకో సిటీ కూడా ఏర్పాటు అవుతుందని తెలిపారు. కాఫీ సాగు పెంచటంతో పాటు అరకు కాఫీ బ్రాండ్?ను కూడా బాగా ప్రమోట్ చేయాలని కోరారు.బ్యాంకర్లు చారిటీ కోసం రుణాలు ఇవ్వరు: ప్రతీ ఐదేళ్లకూ జీఎస్డీపీ, తలసరి ఆదాయం రెట్టింపు అయ్యేలా ప్రణాళికలు చేపట్టాలని సూచించారు. తలసరి ఆదాయం ప్రజల జీవన ప్రమాణాలకు ప్రతీకగా నిలుస్తుందని వెల్లడించారు. కీ-పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల విషయంలో జాగ్రత్తగా అంచనాలు వేయాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి నుంచి తీసుకునే సమాచారం ఒకటికి రెండు మార్లు పరిశీలన చేసుకోవాలన్నారు. గత పాలకులు చేసిన అప్పుల కారణంగా 14 శాతం వడ్డీ చెల్లిస్తున్నామని ధ్వజమెత్తారు. ఏపీ క్రెడిట్ రేటింగ్ పెంచుకుని వడ్డీ తగ్గించుకునేలా రుణాల రీషెడ్యూలు చేస్తున్నామని సీఎం వెల్లడించారు. బ్యాంకర్లు ఎవరూ చారిటీ కోసం రుణాలు ఇవ్వరని వ్యాఖ్యానించారు.నిర్దేశించుకున్న లక్ష్యాలు పూర్తి చేసే విషయంలో ఎలాంటి రాజీలేదు. సాంకేతికంగా ముందంజలో ఉన్నామే కానీ ఎక్కడా వెనుకబడి లేము. ప్రతినెలా 8న కేపీఐల ఆధారంగా జీఎస్‌డీపీ రూపొందించాలి. 19 నెలల్లో అగాధం, అంధకారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేశాం. మూడు నెలలకోసారి ప్రభుత్వ ప్రగతి పనుల పురోగతిపై బేరీజు వేస్తున్నాం. సంక్షేమ పథకాలు అవసరమా? అనే చర్చ సరి కాదు. పేదలను ఆదుకునేందుకు సంక్షేమ పథకాలు అవసరమే. నెలవారీగా సమీక్షలు చేస్తూ క్షేత్రస్థాయిలో పనులు బేరీజు వేసుకోవాలి. కలెక్టర్లు, ఇన్‌ఛార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో పనులు జరిగేలా చూడాలి. ఏపీలో కార్యక్రమాలు, టెక్నాలజీ వినియోగం ఎలా ఉందో అంచనా వేయాలిచట్టాలన్నీ సవరించుకుని అనవసరమైనవి తొలగించనున్నట్లు సీఎం తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు అడ్డుపడే చట్టాలను అసెంబ్లీలో సవరిద్దామన్నారు. ప్రస్తుతం వృద్ధిరేటు 9.88 శాతం ఉండగా త్వరలో డబుల్ డిజిట్ సాధించాలని సీఎం ఆదేశించారు. సాగునీటి కోసం ఇప్పటివరకూ రూ.24 వేల కోట్లు ఖర్చు చేశామని, విశాఖలో గూగుల్‌తో పాటు ఇతర సంస్థలు డేటా సెంటర్ల ఏర్పాటు చేస్తున్నాయని, విద్యుత్ రంగంలో ట్రూఅప్ నుంచి ట్రూడౌన్ చేసే పరిస్థితికి వచ్చినట్లు ఆయన వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల బాటలో నడుస్తుందన్నారు. రూ.వెయ్యి కోట్లతో రోడ్ల మరమ్మతులు, మరో రూ.3 వేల కోట్లతో నిర్మాణాలు చేపట్టినట్లు సీఎం వివరించారు. వచ్చే మూడేళ్లలో మోస్ట్ లివబుల్ సిటీగా అమరావతిని మారుస్తామని స్పష్టం చేశారు.మార్చిలోపు ఆ సమస్యలు తీర్చాలి: రైతులకు గిట్టుబాటు ధర కింద రూ.1100 కోట్లు ఖర్చు పెట్టినట్లు చంద్రబాబు తెలిపారు. అస్తవ్యస్తం చేసిన రెవెన్యూ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సమస్యలు పడుతున్నామన్నారు. ఆనాటి సీఎం ఇంటి పక్కన హెలిప్యాడ్ కోసం ప్రైవేటు వ్యక్తి స్థలం ఇవ్వకపోతే అతని ఇంటిని 22ఏ కింద పెట్టారన్నారు. దానిపై ఫిర్యాదు చేస్తే పరిశీలిస్తున్నట్లు సీఎం వివరించారు. ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర నిర్వహిస్తున్నామని, గుట్టలుగా పేరుకుపోయిన అక్రమాల చెత్తను మార్చిలోపు తొలగించాలి సీఎం అధికారులకు సూచించారు.కొందరు మంత్రులు, అధికారులే కాదు అందరూ పనిచేస్తే మంచి ఫలితాలు అందుతాయని సీఎం సూచించారు. ప్రభుత్వ పాలసీల వల్ల అనుకున్న లక్ష్యాలను నెరవేరుస్తున్నామని, సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ప్రాధాన్యంగా సాగుతున్నట్లు సీఎం పేర్కొన్నారు.

## ప్రచార పర్వం ముగిసింది

- తాయిలాల పంపిణీ జోరందుకుంది

**టి మీడియా,ఫిబ్రవరి 9 ,హైదరాబాద్ బ్యూరో:**

పురపోరులో ఎన్నికల ప్రచార పర్వం ముగిసింది. నగదు, మద్యం, తాయిలాల పంపిణీ జోరందుకుంది. మరోవైపు పోలీసులు, ఎన్నికల




బృందాలు మరింత అప్రమత్తమయ్యాయి. పోలింగ్‌కు రాష్ట్ర ఎన్నికల సంఘం తుది సన్నాహాలు చేస్తోంది. పోలింగ్ సిబ్బంది, పోలీసు అధికారులతో ఎస్ఈసీ రాణికుముదిని వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓట్ల లెక్కింపు ముగిసే


మిగతా 3లో..

# ఎన్నికల్లో వేసే ఓటు 5 రకాలు

• మీరు వేస్తున్నది ఏ రకమో..?

**టి మీడియా,ఫిబ్రవరి 9 , హైదరాబాద్ :**

రాష్ట్రంలో ఇటీవల పంచాయతీ ఎన్నికలు జరగగా, మరికొన్ని గంటల్లో పురపాలక ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. అయితే ఎలక్షన్స్? ఏవైనా ఓటు మాత్రం ఒక్కటే. కానీ మీరు ఓటు వినియోగించుకొనే పద్ధతులను అనుసరించి అవి ఐదు రకాలు ఉంటాయి. అవి ఏంటంటే? ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు ముందుగానే వేసే ఓటును 'పోస్టల్? బ్యాలెట్'?గా పిలుస్తారు.పోలింగ్? రోజు వేసే ఓటును సాధారణ ఓటు అంటారు.నగరానికి దూరంగా ఉండి, పోలింగ్? రోజున రాలేకపోయిన సైనికులు తదితరులు వేసే ఓటును 'సర్వీస్ ఓటు' అంటారు.ప్రత్యక్షంగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటేయలేని సిబ్బంది స్పెషల్? పర్మిషన్? తీసుకుని, తమకు బదులుగా వేరొకరితో ఓటు వేయించడాన్ని 'ప్రాక్సీ ఓటు' అంటారు.ఓటరును పోలింగ్? ఏజెంట్? సవాల్ చేసిన సమయంలో ఓటరు ఓటు వేయడానికి ముందు నిర్ధారించి వేసే దాన్ని 'ఛాలెంజ్? ఓటు' అంటారు.మీరు పోలింగ్ కేంద్రానికి చేరుకునే సమయానికి వేరొకరు మీ ఓటును అప్పటికే వేసి ఉంటే, మీరు మళ్లీ వేసే ఓటును 'టెండర్ ఓటు' అంటారు. దీనిని బ్యాలెట్ పెట్టెలో వేయకుండా, ఎన్నికల అధికారి వద్ద ఒక ప్రత్యేక కవరులో ఉంచుతారు. ఈ ఓటును ఓట్ల లెక్కింపు రోజున



పరిగణనలోకి తీసుకుంటారు.

**పురపాలికల్లో రూ.లక్ష, నగరపాలికల్లో రూ.1.5 లక్షలు**

నగర మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రచారం కోసం అభ్యర్థులు చేసే ఖర్చులకు ఎన్నికల సంఘం ఓ రేటును నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాల పాలనాధికారులు మున్సిపల్?, పట్టణ పాలక కమిషనర్లకు వివరాలు పంపించారు. వీటిని అభ్యర్థులకు సరఫరా చేసి ధరల పట్టిక ప్రకారంగానే ఎన్నికల ఖర్చు వివరాలు సమర్పించాల్సి ఉంటుంది. ప్రచారంలో ఉపయోగించే 63 అంశాలతో ప్రతిదానికో ధరను నిర్ణయించారు. వాటి సైజు, విస్తీర్ణం ప్రకారంగా రేట్లను నిర్ణయించారు. ఒక్కో అభ్యర్థి పురపాలికల్లో రూ.లక్ష, నగరపాలికల్లో రూ.1.5 లక్షల్లోపు ఖర్చు చేయాల్సి ఉంటుంది.

**చికెన్ బిర్యానీ రూ.100, మటన్? బిర్యానీ రూ.120**

వస్త్ర బ్యానర్లు 100 నుంచి 10,000 విస్తీర్ణం వరకు రూ.6 వేల నుంచి రూ.4 లక్షల వరకు ఉంటుంది. సైకిల్? రిక్షా నుంచి ఇన్నోవా వరకు రూ.400 నుంచి రూ.3,500, హోటల్?? గదుల అద్దె రూ.1500 నుంచి రూ.2 వేలు, హోర్డింగ్?లు రూ.7 వేల నుంచి రూ.10 వేలు, వాహన డ్రైవర్ (రోజుకు) బొలెరోకు రూ.3 వేలు, కార్యకర్తకు రూ.500, వీఐపీ కుర్చీకి రూ.1000, సోఫాకు రూ.1500, ప్లాస్టిక్? కుర్చీకి రూ.20, టేబుల్?కు రూ.500. జెండాకు రూ.30, ప్రచార తోరణం 100 ఎస్.ఎఫ్?.టి రూ.10 వేలు, శాఖాహార భోజనం రూ.80, మాంసాహారం రూ.150, చికెన్? బిర్యానీ రూ.100, మటన్? బిర్యానీ రూ.120, లెమన్? రైస్ 80, వైట్? టెంట్? రూ.3 వేలు, షామియానా రూ.1500, వేడుక మందిరం అద్దె రూ.20 వేలు, ద్విచక్ర వాహనం పెట్రోల్? ఛార్జీలు రూ.200, టీ-షర్టు రూ.100, జెండా రూ.30, టోపీ రూ.40, వాటర్? బాటిల్? రూ.20, వాటర్? ప్యాకెట్? రూ.1, వాటర్? క్యాన్? 20 లీటర్లు రూ.10, పార్టీ గుర్తుతో మాస్కులు రూ.8, వేదికపైన పూలతో అలంకరణ రూ.2 వేలు, లౌడ్? స్పీకర్లు రూ.2500 నుంచి రూ.3500, మల్టీకలర్? పోస్టర్లు 1,000 నుంచి 10 వేల వరకు రూ.5 వేల నుంచి రూ. 3.6 లక్షలు, వీడియో, కెమెరా ఛార్జీలు రూ.3 వేలు, డప్పులు ఒక్కొక్కరికీ రూ.700, కళా బృందాలు ఒక్కొక్కరికి రూ.1000, టీ రూ.10, టపాకాయలు 1 కిలోకు రూ.800, గజమాల రూ.1000, పవర్? జనరేటర్? రూ.5 వేల నుంచి రూ.7 వేలు.

### 45 రోజుల్లో సమర్పించాలి

జిల్లా పాలనాధికారులు పేర్కొన్న ధరల ప్రకారం అభ్యర్థులు ఖర్చుల వివరాలను ఎన్నికల సంఘానికి సమర్పించాల్సి ఉంటుంది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రత్యేక బృందాలు వాడవాడలా తిరుగుతూ ప్రచారాలను వీడియోల్లో చిత్రీకరించి ఖర్చులను అభ్యర్థుల ఎన్నికల ఖర్చు జాబితాలో చేర్చనున్నారు. అభ్యర్థులు లెక్కలు తక్కువగా చూపించినా, ఎన్నికల అధికారులు తీయించిన వీడియోల ప్రకారం వ్యయం నిర్ధారించనున్నారు. ఈ ఎన్నికల్లో అభ్యర్థులు గెలిచినా, ఓడినా ఎన్నికల ఫలితాలు వెలువడినప్పటి నుంచి 45 రోజుల్లో పూర్తిస్థాయిలో ఖర్చు వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. లేదంటే గెలుపొందిన అభ్యర్థి ఎన్నికను రద్దు చేస్తారు. ఓడిన అభ్యర్థులు రానున్న మూడేళ్ల పాటు ఎలాంటి ఎన్నికల్లోనైనా పోటీకి అనర్హులుగా ఎన్నికల సంఘం ప్రకటిస్తుంది.



## అండర్-19 క్రికెట్ పోటీల్లో వరంగల్ జట్టు శుభారంభం

**టీ మీడియా, ఫిబ్రవరి 9, హనుమకొండ :**

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ అంతర్ జిల్లాల అండర్ -19 క్రికెట్ పోటీలు సోమవారం నుంచి వరంగల్ జిల్లా కేంద్రంలో ప్రారంభమయ్యాయి. వరంగల్, నిజామాబాద్‌జట్ల మధ్య వరంగల్ డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ మైదానంలో వరంగల్ రంజీ ప్లేయర్ తోట సుకాంత్ పాల్గొని టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు.తొలుత బ్యాటింగ్‌కు దిగిన నిజామాబాద్ జట్టు నిర్ణీత 50 ఓవర్లకుగాను కేవలం 30.1 ఓవర్లు మాత్రమే ఎదుర్కొని 117 పరుగులకు చేసి ఆలౌటైంది. జట్టులో ఫన్నాన్ 30 పరుగులు తప్ప మిగిలిన బ్యాటింగ్ ఆర్డర్ మొత్తం విఫలమైంది. వరంగల్ బౌలర్ పూజిత్ 6.1 ఓవర్లు వేసి 6 వికెట్లు తీసి నిజామాబాద్ జట్టును కట్టడి చేశాడు.118 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన వరంగల్ జట్టు కేవలం 24.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 118 పరుగులు చేసి 6 వికెట్ల తేడాతో గెలిచింది. వరంగల్ జట్టులో మణిదీప్‌సింగ్ 20 బంతుల్లోనే 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 36 పరుగులు చేసి అజేయంగా రాణించాడు.మొగిలిచర్ల క్రికెట్ మైదానంలో జరిగిన మరో మ్యాచ్‌లో కరీంనగర్-ఆదిలాబాద్ జట్లు తలపడగా, కరీంనగర్ 158 భారీ తేడాతో ఘనవిజయం సాధించింది. మొదట బ్యాటింగ్‌కు దిగిన కరీంనగర్ జట్టు నిర్ణీత 45 ఓవర్లలో 4 వికెట్లకు 231 పరుగులు సాధించింది. కరీంనగర్ జట్టులో తక్షిల్ 120 బంతులు ఎదుర్కొని 16 బౌండరీలు, 9 సిక్సర్లతో 188 పరుగులు చేశాడు.మరో బ్యాట్స్?? మన్ రుత్విక్ 144 బంతుల్లో 10 బౌండరీలు, ఒక సిక్సర్‌తో 94 పరుగులు సాధించాడు. 332 పరుగుల విజయలక్ష్యంలో సాధనలో తడబడిన ఆదిలాబాద్ 34 ఓవర్లలో ఎదుర్కొని 174 పరుగులకు ఆలౌటై 158 పరుగుల తేడాతో ఓటమి చెందింది. కార్యక్రమంలో వరంగల్ డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి చాగంటి శ్రీనివాస్ , జిల్లా మాజీ కార్యదర్శి ఉదయభానురావు, సభ్యులు బండారి ప్రభాకర్, మట్టెడ కుమారస్వామి, నిజామాబాద్ జాయింట్ సెక్రటరీ సురేష్ పాల్గొన్నారు.

## 24న టీజీఎస్ ఆర్టీసీ జేఏసీ ఛలో సెక్రటేరియట్

**టీ మీడియా, ఫిబ్రవరి 9, హైదరాబాద్ :**

ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న జాప్యాన్ని నిరసిస్తూ (24న ఛలో సెక్రటేరియట్‌కు టీజీఎస్ ఆర్టీసీ జేఏసీ పిలుపునిచ్చింది.సోమవారం ఎంప్లాయిస్ యూనియన్ కేంద్ర కార్యాలయంలో జేఏసీ నాయకులు అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జేఏసీ ఛైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ ఛైర్మన్ ఎం.థామస్ రెడ్డి, కన్వీనర్ ఎండి.మౌలానా, కో-కన్వీనర్లు కత్తుల యాదయ్య, సుద్దాల సురేష్, బి.యాదగిరి హాజరై మాట్లాడారు.ఆర్టీసీ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని సుమారు రెండున్నర సంవత్సరాల నుంచి జేఏసీ ఆధ్వర్యంలో పలు ఉద్యమాల ద్వారా ముఖ్యమంత్రి , మంత్రుల దృష్టికి, యాజమాన్యం దృష్టికి తీసుకు వెళ్లగా హామీల అమలుకు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని, యూనియన్లపై ఆంక్షలను ఎత్తివేస్తామని, 2021 వేతన సవరణ అమలు చేస్తామని, ఆర్టీసీని విస్తరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు.ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని,



ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి ఏ ఒక్కటీ అమలు చేయకుండా విస్మరించిందని విమర్శించారు. ఆర్టీసీ కార్మికులపై ప్రభుత్వం మహాలక్ష్మి పథకం పెట్టి విపరీతమైన పనిభారాలు మోపిందని, రోజుకు 16 గంటలు బలవంతంగా డ్యూటీలు చేయిస్తూ కార్మికుల నడ్డి విరుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోల నుంచి కార్మికులు పెద్దయెత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు సి.ఎస్.కృష్ణ, జె.రాఘవులు, ఎన్.బాల్ రెడ్డి, ఎన్.బుద్ధ విశాల్, ఎం.ఎ.మజీద్, డి.రాంచందర్, పాపయ్యగౌడ్, ము త్యాలు, రమేష్ , ప్రచార కార్యదర్శి సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డేలో 21 ఫిర్యాదులు స్వీకరణ

• జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**టి మీడియా,ఫిబ్రవరి 9 ,రాజన్న సిరిసిల్ల:**

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం



అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## గోడపత్రిక విడుదల చేసిన రైస్ మిల్లు వర్కర్స్

**టీ మీడియా, ఫిబ్రవరి 9, పెబ్బేరు:**



సోమవారంపెబ్బేరు మున్సిపాలిటీలో టి యు సి ఐ ఆధ్వర్యంలోఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పెబ్బేర్ రైస్ మిల్లు వర్కర్స్ యూనియన్ టి యు సి ఐ పిలుపునిచింది ఇందులో బాగంగా సోమవారం రైస్ మిల్ కార్మికులు గోడపత్రిక విడుదల చేయడం జరిగింది వర్కర్స్ అందరు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చింది ఈ కార్యక్రమనికి వనపర్తి జిల్లా రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ జిల్లా సెక్రెటరీ నంబి శ్రీనివాసలు రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ పెబ్బేర్ మండల అధ్యక్షుడు వి శ్రీనివాసులు రామచారి హనుమంతు దేవ రాజు శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**టీ మీడియా ఫిబ్రవరి, 9టేక్మాల్ ప్రతినిధి:**



మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని బొడ్మట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యను బోధించి సుపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. కలెక్టర్ గా వై.శ్రీకాంత్ డిఈఓ గా అస్మా బేగం ,ఎంఈఓ గా ఎన్ .సిరి ,ప్రధాన ఉపానోధ్యాయులుగా యం.వైష్ణవి మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా బోధించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈవో సుజాత మాట్లాడుతూ ..విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా అవసరమన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు స్వప్న ఉపాధ్యాయులు కృష్ణ, అశోక్, లతా,మహమ్మద్ పాషా, దశరథ్ ,నాగరాణి విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ.24 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఏఈ

**టీ మీడియా ఫిబ్రవరి9, పల్నాడు :**



మండలంలోని చేపట్టిన పనుల తాలుకూ బిల్లుల చెల్లింపునకు లంచం డిమాండ్ చేసిన ఏఈని అవినీతి నిరోధక శాఖ పట్టుకుంది. ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండల పరిషత్ కార్యాలయంలో ఏఈ గా పనిచేస్తున్న సత్యనారాయణ సోమవారం రూ. 24 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులకు చిక్కాడు.ఇటీవల చేపట్టిన నిర్మాణ పనులకు చెల్లించాల్సిన బిల్లుల కోసం ఏఈని కాంట్రాక్టర్ కలువగా లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీకి ఫిర్యాదు చేయడంతో సోమవారం వ్యూహం ప్రకారం కార్యాలయంలో రూ.24 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. అతడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగ నిబంధనలకు వ్యతిరేకంగా లంచాలు డిమాండ్ చేస్తే ఏసీబీకి ఫిర్యాదు చేయాలని ఏసీబీ ఉన్నతాధికారులు కోరారు.

## తప్పిపోయిన బాలిక క్షేమంగా తల్లి చెంతకు

**టీ మీడియా, ఫిబ్రవరి 9, మేడ్చల్:**



తప్పిపోయిన బాలికను క్షేమంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చారు దుండిగల్ పోలీసులు. దుండిగల్ ఇన్‌స్పెక్టర్ సతీష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారశీ ఉత్తరప్రదేశ్‌కు చెందిన మంజు దేవి ప్రస్తుతం గండిమైసమ్మ వెంకటేశ్వర కాలనీలో నివాసం ఉంటున్నారు. ఆమె కుమార్తె (8) ఈరోజు ఉదయం11 గంటల సమయంలో కాలనీలో ఆడుకుంటూ వెళ్లి తప్పిపోయింది. సమీప ప్రాంతాల్లో వెతికినా బాలిక ఆచూకీ లభించకపోవడంతో మధ్యాహ్నం 3 గంటలకు డయల్-100 ద్వారా దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న వెంటనే దుండిగల్ పీఎస్ పెట్రోల్ మొబైల్-1 సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని పరిసర ప్రాంతాల్లో గాలించి బాలిక ఆచూకీని గుర్తించారు. 45 నిమిషాల వ్యవధిలోనే బాలికను సురక్షితంగా తల్లికి అప్పగించారు. పోలీసులు తమ కుమార్తెను క్షేమంగా అప్పగించడంతో బాలిక తల్లి ఆనందం వ్యక్తం చేస్తూ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మంగళవారం తాజ్‌మహల్ మూసివేత

• పర్యటకులకు నో ఎంట్రీ

**టి మీడియా,ఫిబ్రవరి 9 ,ఢిల్లీ బ్యూరో :**

ప్రపంచ ప్రఖ్యాత కట్టడం తాజ్?మహల్. జీవితంలో కనీసం ఒక్కసారైనా దీనిని? చూడాలని పర్యటకులు ఆశపడుతుంటారు. ముంతాజ్? ప్రేమకు గుర్తుగా మొఘల్ చక్రవర్తి షాజహాన్ నిర్మించిన ఈ అద్భుతమైన కట్టడం ఏడు ప్రపంచ వింతల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. ప్రేమకు చిహ్నమైన ఈ తాజ్?మహల్?ను చూసేందుకు దేశవిదేశాల నుంచి పర్యటకులు వస్తుంటారు. అయితే ఫిబ్రవరి 10న (మంగళవారం) తాజ్?మహల్?కు చూడటానికి వస్తున్న పర్యటకులకు నిరాశే. వారి ప్లాన్?లో కాస్త మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. ఎందుకంటే ఆ రోజు కొన్ని గంటల పాటు తాజ్?మహల్?లో పర్యటకులకు ప్రవేశం నిషేధించనున్నారు.ఫిబ్రవరి 10న సుమారు రెండున్నర గంటల పాటు తాజ్‌మహల్‌లో సాధారణ పర్యటకులకు ప్రవేశం ఉండదు. మంగళవారం 9:00 నుంచి 11:30 వరకు సాధారణ సందర్శకులకు ప్రవేశం నిలిపివేసిస్తున్నట్లు భారత పురావస్తు శాఖ(ఏఎస్?ఐ) ఉత్తర్వులు జారీ చేసింది. సీషెల్స్ అధ్యక్షుడు డాక్టర్ పాట్రిక్ హెర్మినీ, తన భార్య వెరోనిక్ హెర్మినీతో కలిసి తాజ్?మహల్?ను సందర్శించనున్నందున ప్రవేశం నిషేధం విధిస్తున్నట్లు ఉత్తర్వుల్లో ఉంది.

**థాయ్ రాజకుమారి రాక- ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు**

అంతేకాకుండా మంగళవారం థాయ్?లాండ్ యువరాణి సిరివన్నవారీ నరీరతన కూడా ఆగ్రాకు రానున్నారని ఏడీఎం ప్రోటోకాల్ ప్రశాంత్ తివారీ చెప్పారు. 'ఫిబ్రవరి 10 సాయంత్రం



ప్రత్యేక విమానంలో ఆగ్రాకు చేరుకుంటారు. ఆమె ఒక హోటల్‌లో రాత్రి బస చేస్తారు. ఫిబ్రవరి 11 ఉదయం తాజ్‌మహల్‌ను సందర్శిస్తారు. ఆమె భద్రత కోసం థాయ్‌లాండ్ భద్రతా బృందాలు ఇప్పటికే ఆగ్రాలో ఉన్నాయి. భారత పోలీస్, జిల్లా యంత్రాంగం వారితో సమన్వయంగా పని చేస్తోంది. రెండు దేశాల ప్రోటోకాల్ ప్రకారం అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశాయి' అని ప్రశాంత్ తివారి తెలిపారు.ఫిబ్రవరి 10, 11 తేదీల్లో వీవీఐపీ అతిథులు ఆగ్రాకు వస్తున్నారని ప్రశాంత్ తివారీ పేర్కొన్నారు. భద్రత, ట్రాఫిక్, ఆతిథ్య ఏర్పాట్లకు సంబంధించి అన్ని సంబంధిత శాఖలతో సమావేశం జరిగిందని చెప్పారు. వీవీఐపీ సందర్శన సమయంలో భద్రత కారణాల వల్ల పర్యటకుల ప్రవేశం ప్రభావితమవుతుందని తెలిపారు. ఈ కారణంగా మంగళ, బుధవారం రెండు రోజుల పాటు ఆగ్రా అంతర్జాతీయ దౌత్య కార్యక్రమాలకు, రాజ అతిథుల ఆతిథ్యానికి కేంద్రంగా మారనుంది.

**'ఆ సమయంలో ప్రవేశం ఉండదు'**

ఫిబ్రవరి 10 ఉదయం 9:00 నుంచి 11:30 వరకు తాజ్‌మహల్ సాధారణ పర్యటకులకు ప్రవేశం లేదని ఏఎస్?ఐ సూపరింటెండెంట్ ఆర్కియాలజిస్ట్ స్మితా ఎస్ కుమార్ తెలిపారు. ఈ సమయంలోనే సీషెల్స్ అధ్యక్షుడు, ఆయన భార్య తాజ్‌మహల్‌ను సందర్శిస్తారు. ఆ సమయానికి ముందు, తరువాత మాత్రం దేశీయ, విదేశీ పర్యటకులకు ప్రవేశం ఉంటుంది. మంగళవారం తాజ్?మహల్?కు వచ్చే పర్యటకులు ఉదయం కాకుండా మధ్యాహ్నం తర్వాత వస్తే వారికి ఇబ్బంది ఉండదని చెప్పారు.

**భారత్-సీషెల్స్ ద్వైపాక్షి సంబంధానికి 50 ఏళ్లు**

సీషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినీ ఫిబ్రవరి 5న భారత్‌కు వచ్చారు. ఆయన ఫిబ్రవరి 10 వరకు భారత్‌లో పర్యటించనున్నారు. అక్టోబర్ 2025లోనే ఆయన సీషెల్స్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇది ఆయన తొలి భారత్ పర్యటన. తాజ్?మహల్ సందర్శన కూడా ఈ పర్యటనలో భాగమని విదేశాంగ శాఖ తెలిపింది. భారత్?- సీషెల్స్ మధ్య దౌత్య సంబంధాలు 50వ వార్షికోత్సవం సందర్భంగా ఈ పర్యటన జరుగుతోంది. ఈ సందర్భంగా రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై చర్చలు జరుగుతున్నాయి.సాధారణంగా తాజ్?మహల్? రోజూ సూర్యోదయానికి 30 నిమిషాల ముందు అనగా ఉదయం 5:30 నుంచి 6 గంటల లోపు ఓపెన్ చేస్తారు. అలాగే సూర్యాస్తమానికి 30 నిమిషాల ముందు అంటే సాయంత్రం 6:30 నుంచి 7 గంటల మధ్య మూసివేస్తారు. శుక్రవారం మినహా వారమంతా పర్యటకులకు ప్రవేశం ఉంటుంది. శుక్రవారం నాడు ప్రత్యేక ప్రార్థన కోసం తాజ్? మహల్ మూసివేస్తారు.

## బస్టాండ్ ఉన్నా లేనట్టే

• ఇబ్బందుల్లో ప్రయాణికులు

**టి మీడియా, ఫిబ్రవరి 9, కొడిమ్యాల :**




ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు వేములవాడ రాజన్న, కొండగట్టు అంజన్న క్షేత్రాల నుండి ధర్మపురి నర్సన్న ఆలయాల వరకు వెళ్ళే భక్తులు ప్రయాణించే మార్గం మధ్యలోని కొడిమ్యాల, ఇది పేరుకు మండల కేంద్రం ఈ మార్గం గుండా నిత్యం వందల సంఖ్యలో భక్తులు, అలాగే మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు వారి వారి అవసరాల నిమిత్తం ఇక్కడి నుండి ప్రయాణం చేస్తుంటారు. అంతా బాగున్నా..అన్నీ ఉన్నాయి అల్లుని నోట్లో శని ఉంది అన్నట్టు ఇక్కడ బస్టాండ్ వాడుకలో లేకపోవడం దురదృష్టకరం. ఈ ప్రాంగణంను పట్టించుకునే నాథుడు లేకపోవడంతో చూడ వికారంగా మారి చివరకు క్రమేణా శిథిలావస్థలోకి చేరుకుంటుంది. ప్రాంగణం వాడుకలో లేకపోవడంతో ఇక్కడి నుండి వివిధ గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు ప్రయాణ ప్రాంగణం వెలుపల ఉన్న చెట్టు, ఆ చెట్టు కింద ఉన్న రెండు బెంచీలే ప్రయాణికులు కూర్చోడానికి కొంత ఆసరా ఎక్కువ మంది ఉంటే మాత్రం ఆ చెట్టు క్రింద బస్సు వచ్చే వరకు నిలబడి వేచి చూడాల్సిందే. ఈ ప్రాంగణంపై ప్రజాప్రతినిధులు, అధికారుల ఆలోచన తెలియని పరిస్థితి నెలకొంది.

## ఇస్రో సైంటిస్ట్ గా విశ్వకర్మ ముద్దుబిడ్డ

**టి మీడియా, ఫిబ్రవరి 9, కొడిమ్యాల :**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన విశ్వకర్మ ముద్దుబిడ్డ ముమ్మాడి రాజసింహ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో)లో సైంటిస్ట్ ఇంజనీర్ గా ఉద్యోగం సాధించాడు. రాజసింహ తల్లిదండ్రులు రాజశేఖర్ మోరపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో, ఉమారాణి జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్నారు. రాజసింహ జిల్లా కేంద్రంలోని చంద్రా డీజీ స్కూల్ లో ప్రాథమిక, శ్రీనిధి ఒలింపియాడ్ స్కూల్ లో సెకండరీ విద్యాభ్యాసం పూర్తి చేయడం జరిగింది. బాల్యం నుండి ట్యూషన్ కు వెళ్తూ చదువుల్లో ముందుంటూ పదోతరగతి పూర్తి చేశాడు. వరంగల్ బట్టుపల్లిలోని ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ పూర్తి చేశాడు. అనంతరం జేఈఈ అడ్వాన్స్ తో కేరళలోని తిరువనంతపురం ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో బీటెక్ సీఎస్ఈ (ఏరోస్పేస్ ఇంజనీరింగ్) బ్రాంచ్ లో సీటు సాధించాడు. బీటెక్ చివరి సంవత్సరం చదువుతుండగానే ఐఐఎస్టీ గ్రాడ్యుయేట్స్ కి ఇస్రో నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్మెంట్లో సైంటిస్ట్ ఇంజనీర్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా రాజసింహను ఆయా పాఠశాలలు, కళాశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, బంధువులు, మిత్రులు అభినందించి హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కందనూలులో భగ్గుమన్న రాజకీయ కక్షలు

• తీవ్ర గయాలు ఆసుపత్రికి తరలింపు

**టి మీడియా,ఫిబ్రవరి 9 ,నాగర్ కర్నూల్:**



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో రాజకీయ కక్షలు భగ్గుమన్నాయి. మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగుస్తున్న నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఓ కార్యకర్తపై కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు కార్యకర్తలు మూకుమడిగా దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హరిజనవాడలో సోమవారం చోటుచేసుకుంది.బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం 13వ వార్డులోని హరిజనవాడ కాలనీకి చెందిన నీలాంటి మహేష్ అనే వ్యక్తి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 13వ వార్డ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త గంగాధర్ వెంట ప్రచారంలో పాల్గొన్నాడు. ఇది జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు వ్యక్తులు మూకుమ్మడిగా దాడి చేశారు. వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించారు. తలపై బలమైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. తన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు.

## తొలగిన చెత్తా చెదారం

**టి మీడియా, ఫిబ్రవరి 9, కొడిమ్యాల :**



మండల కేంద్రంలోని చిలుక వాగు కాల్వలో గత కొన్ని నెలలుగా పేరుకుపోయిన చెత్తా చెదారం తొలగిపోయి శుభ్రంగా మారింది. నూతన సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి ఈ కాలువపై ప్రత్యేక చొరవ తీసుకొని కాల్వను శుభ్రం చేయించడం జరిగింది. శు భ్రం చేయడంతో పరిసర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పంచేదెంత..పట్టుబడేదెంత?

- ప్రతి ఎన్నికలప్పుడు ఇదే తంతు
- ఓటర్లకు ప్రలోభాలు



**టి మీడియా,ఫిబ్రవరి 9 ,హైదరాబాద్ బ్యూరో :**
పరిస్థితులు, పోటీని బట్టి ఓటుకు రేటును నిర్ణయిస్తున్నారు. రూ. 500 నుంచి రూ.10వేల వరకు వెచ్చించేందుకు కూడా వెనుకాడని పరిస్థితులున్నాయి. అయితే, ఎన్నికల్లో ఓటర్లను ఏ రకంగానూ ప్రలోభపెట్టడం విరుద్ధమని చట్టాలు చెబుతున్నాయి.ఈ చట్టాలను అమలు చేసేందుకు స్వయం ప్రతిపత్తి అధికారంతో ఎన్నికల సంఘం పనిచేస్తుంది. అయినప్పటికీ ఎన్నికల్లో ప్రలోభాలు మాత్రం ఆగడం లేదు. ఓటర్లకు డబ్బు, మద్యం, ఇతర వస్తువులు పంచడం సర్వసాధారణమై పోయింది. దేశంలో ఎక్కడైనా ఎన్నికల కోడ్ అమల్లోకి రాగానే తనిఖీలు, ఫ్లయింగ్ స్క్వాడ్లు, వీడియో సర్వైలెన్స్ బృందాలు రంగంలోకి దిగుతున్నా... ఓటర్లను ప్రలోభ పెట్టే డబ్బు ప్రవాహానికి మాత్రం అడ్డుకట్ట పడ దం లేదు.ఓటుకు వేల రూపాయలు పంచుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నా అధికారికంగా పట్టుబడుతున్నది మాత్రం దాని తక్కువ శాతమేనన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఓటర్ల ఇళ్లలోకి డబ్బు, మద్యం, వస్తువులు అండర్‌గ్రౌండ్ మార్గాల్లో నిరాటంకంగా చేరుతున్నాయన్న అనుమానాలు రోజురోజుకూ బలపడుతున్నాయి. అధికారిక లెక్కలకూ, గ్రౌండ్ రియాలిటీకి మధ్య వ్యత్యాసమే ఇప్పుడు ఎన్నికల పర్యవేక్షణ వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

**పోటీని బట్టి ఓటుకు రేటు!**
ఎన్నికల సమయంలో ఓటర్లకు డబ్బు పంచడం సహజమే అయినా బహిరంగంగా మాత్రం ఎవరూ ఒప్పుకోరు. కానీ రాజకీయ వర్గాలు, గ్రౌండ్ రిపోర్టుల ప్రకారం ఏ పార్టీ, ఏ అభ్యర్థి ఎంత పంచుతున్నారనేది విస్తృతంగా ప్రచారం జరు గుతూనే ఉంటుంది. ఈ విషయంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు మధ్య వ్యత్యాసం ఉంటుంది. గ్రామీణ నియోజకవర్గాల్లో పోటీ బట్టి ఒక్కో ఓటుకు రూ. 3,000 నుంచి రూ.5,000 వరకు, పట్టణ ప్రాంతాల్లో ఓటుకు రూ. 5 వేల నుంచి రూ. 10 వేల వరకు పంచేందుకు కూడా అభ్యర్థులు వెనుకాడరు.ఇంకా ఉప ఎన్నికల్లో సందర్భంలో అయితే పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నంగా ఉంటుంది. ఉప ఎన్నికల్లో గెలిచేందుకు అన్ని పార్టీలు ఎంత ఖర్చు చేసేందుకైనా ముందుకొస్తారు. ఈ లెక్కన 2 లక్షల ఓటర్లు ఉన్న ఒక అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక్కో ఓటుకు సగటున రూ. 5,000 అనుకున్నా మొత్తం రూ.100 కోట్లు ఖర్చు అవుతాయి. అదే మొత్తం 119 నియోజకవర్గాల్లో అయితే అసలు పంపిణీ అయ్యే డబ్బు విలువ వేల కోట్లలోనే ఉంటుందన్న అంచనాలు ఉన్నాయి.అయితే ఈ డబ్బు మొత్తం నగదు రూపంలోనే కాకుండా వస్తువుల రూ పంలోనూ ప్రలోభ పెడుతుంటారు. ము ఖ్యంగా మద్యం బాటిళ్లు, చికెన్ / మటన్ బిర్యానీ ప్యాకెట్లు, బట్టలు, చీరలు, మొబైల్ ఫోన్లు, గిఫ్ట్ హ్యాంపర్లు వంటివి నగదు లెక్కల్లో కనిపించవు, కానీ ఓటు ప్రభావం మా త్రం భారీగా ఉంటుంది. ఓటర్లకు పంచే డ బ్బును కూడా ఒకేసారి కాకుండా చిన్న చిన్న మొత్తాలుగా, అనేక మధ్యవర్తుల ద్వారా పం పిణీ చేస్తారు. ముఖ్యంగా బైకులు, ఆటోలు, ప్రైవేట్ కార్లలో నగదును తరలిస్తారు.

**మరి తనిఖీల్లో..?**
ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ఆయా అభ్యర్థులు డబ్బును పంచుతారని పెద్ద ఎత్తున చర్చ జరిగినప్పటికీ ఎన్నికల సంఘం తనిఖీల్లో పట్టుబడుతున్న నగదు వివరాలు చూస్తుంటే పలు అనుమానాలకు తావిస్తున్నాయి. వాస్తవానికి స్థానిక పరిస్థితులను బట్టి తెలంగాణలో అయితే ఆయా నియోజకవర్గాల్లో రూ.50కోట్ల నుంచి రూ.100 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నారు. అంటే రాష్ట్రవ్యాప్తంగా ఒక ఎన్నికకు సంబంధించి సుమారు రూ.5వేల కోట్ల నుంచి రూ.10వేల కోట్లకు పైగానే అభ్యర్థుల ఖర్చు చేస్తున్నారు.కానీ అధికారికంగా ఎన్నికల సంఘం సీజ్ చేసే నగదు మాత్రం ఆ స్థా యిలో ఉండటం లేదు. తెలంగాణ జరిగిన గత ఎన్నికల సందర్భంగా ఎన్నికల సంఘం సీజ్ చేసిన ప్రలోభాల వివరాలు గమినిస్తే 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రూ.103 కోట్లు, 2019 పార్లమెంట్ ఎన్నికల్లో రూ.50కోట్లు, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో రూ.సుమారు రూ.700 కోట్లు, 2024 పార్లమెంట్ ఎన్నికల్లో రూ.200 కోట్లు, 2025 జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో రూ.34 కోట్లుగా గణాంకాలు చెబుతున్నాయి. ఈ వివరాలను గమనిస్తే ఎన్నికల్లో అభ్యర్థులు చేసే ఖర్చు.. ఎన్నికల సంఘం సీజ్ చేసే మొత్తం మధ్య భారీ వ్యత్యాసం స్పష్టంగా తెలుస్తోంది.వేల కోట్ల రూపాయలు పంచుతున్నాయనే ఆరోపణ లు ఉన్నప్పటికీ పట్టుబడేది మాత్రం వందల కోట్లకే ఎందుకు పరిమితం అవుతుండటంపై తీవ్ర స్థాయిలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల సంఘం సీజ్ చేస్తున్న లెక్క లు పొంతన లేకుండా ఉన్నాయని, ప్రతి నియోజకవర్గంలో డబ్బు పంపిణీపై ఆరోపణలు ఉన్నా కేసులు ఎందుకు నమోదు కావ డం లేదు.. శిక్షలు ఎందుకు పడటం లేదని ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఎన్నికల సంఘం లెక్కలు గ్రౌండ్ రియాలిటీకి పొంతన లేవన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

**తనిఖీల్లో ఎందుకు చిక్కడం లేదు..**
ఎన్నికల సమయంలో ఎలక్షన్ కమిషన్ ఎంతో సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తూ తనిఖీలు చేపడుతున్నా ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా ఆపలేకపోతుంది. అ యితే ప్రతి ఎన్నికల సందర్భంగా ఈ తంతు సర్వసాధారణం కావడంతో దీనిలోని లోపాలను ఎన్నికల అధికారులు సైతం ఒప్పుకోక తప్పడం లేదు. ఫ్లయింగ్ స్క్వాడ్లకు ముం దస్తు సమాచారం ఉండకపోవడం, పంపిణీ చేసే వారిపై రాజకీయ ఒత్తిళ్లు, లోకల్ స్థాయి ఒప్పందాలు వంటివి కీలకంగా వ్యవహరిస్తున్నాయి.ముఖ్యంగా కేసులు నమోదు అయి నా సాక్ష్యాలు లేకుండా బలహీనమవుతున్నాయి. చాలా కేసులు ‘సందేహాస్పద నగ దు’గా మిగిలిపోతున్నాయి. ఫలితంగా డబ్బు పట్టుబడుతుంది... కానీ నేరం నిరూపితం కావడం లేదు. ప్రజా ప్రాతినిధ్య చట్టం--1951, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలు వంటివి అన్ని ఉన్నా ఎంతమంది అభ్యర్థులు డిస్క్వాలిఫై అయ్యారు, ఎంతమందికి జైలు శిక్ష పడిందనే ప్రశ్న ఉత్పన్నం అవుతుంది.దీనికి సమాధానం స్పష్టంగా కనిపించడం లేదు. వాస్తవానికి రాజకీయ నిధుల పారదర్శకత లేకపోవడం, ఖర్చుల లెక్కలు కాగితాలకే పరిమితం కావ డం, ఎన్నికల యంత్రాంగానికి పూర్తి స్వేచ్ఛ లేకపోవడం, ఓటు కూడా ‘లావాదేవీ’గా మారిపోవడమే ఈ లోపానికి బలమైన కారణంగా కనిపిస్తుంది.

**ఎన్నికల సంఘం పర్యవేక్షణ, పారదర్శకతపై ప్రశ్నలు..**
ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అభ్యర్థులు విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నారని బహిర్గతమైనప్పటికీ దానికి అడ్డుకట్ట వేయలేకపోవ డంతో ఎన్నికల సంఘం పర్యవేక్షణ, పారదర్శకతపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎన్నికల ఖర్చుల లెక్కలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఫ్లయింగ్ స్క్వాడ్లకు నిజమైన స్వేచ్ఛ ఉందా?, రాజకీయ నిధులపై పారదర్శకత ఎందుకు లేదనే అనుమా నాలు కలుగుతున్నాయి. ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు లేకపోవడమే డబ్బు రాజకీయాలను మరింత బలపరుస్తున్నాయన్న ఆరోపణలు తెరపైకి తెస్తోంది. మొత్తంగా అభ్యర్థులకు పరిమితులు లేకపోవడం, ఎన్నికల సంఘం పర్యవేక్షణ లోపం కారణంగా ఓటు హక్కు విలువ పడిపోవడంతోపాటు డబ్బు లేకుండా ఎన్నికలు సాధ్యం కాని వ్యవస్థగా ప్రజాస్వామ్యం మా రిపోతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వేల కోట్ల ప్రలోభాల మధ్య.. పట్టుబడేది వందల కోట్లే కావడంతో లోపం డబ్బులో కాదు, పర్యవేక్షణ వ్యవస్థలోనే ఉందన్న విమర్శలు తెలం గాణలో మరింత బలపడుతున్నాయి.

# ప్రచార పర్వం ముగిసింది

**(మొదటిపేజీ తరువాయి..)**
వరకు పకడ్బందీగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. ఇప్పటికే 14మంది పోటీ లేకుండా ఎన్నిక కాగా 12,930 మంది భవితవ్యం తేలనుంది. రాష్ట్రవ్యాప్తంగా 2982 వార్డుల్లో ఓట్లు వేసేందుకు 8, 203 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు.

**జోరందుకున్న తాయిలాల పంపిణీ**
పురపాలక సంఘాలు, నగర పాలక సంస్థల్లో సాయంత్రం ప్రచారం ముగియడంతో తాయిలాల పంపిణీ జోరందుకుంది. దీంతో పోలీసులు, ఎన్నికల యంత్రాంగం అప్రమత్తమైంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని పోలింగ్ సిబ్బంది, పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలింగ్‌తో పాటు ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. గత నెల 27న ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత ఇప్పటికే పోలీసులు 2 కోట్ల రూపాయలకు పైగా సొత్తు జప్తు చేశారు. నగలు, నగదు, మద్యం, మత్తుపదార్థాలు, ట్యాబ్‌లు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.ఈనెల 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 వరకు పోలింగ్ జరగనుంది. పోలింగ్ కోసం 8,203 పోలింగ్ కేంద్రాలు, 16,031 బ్యాలెట్ బాక్సులు, 137 స్ట్రాంగ్‌రూమ్‌లు, 136 ఓట్ల లెక్కింపు కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధం చేసింది. అలాగే 742 మంది జోనల్ అధికారులు, 279 ఫ్లయింగ్ స్క్వాడ్, 381 స్క్వాడ్ బృందాలు, 1,370 రిటర్నింగ్ అధికారులు, 1,547 ఏఆర్‌వోలు, 9వేల 560 పోలింగ్ అధికారులు, 31 వేల 428 మంది సిబ్బందిని నియమించి శిక్షణ ఇచ్చారు. పురపాలక, నగరపాలక సంస్థల ఎన్నికల కోసం సుమారు 25 వేల మంది పోలీసు సిబ్బందిని సిద్ధం చేశారు. పోలీసులతో పాటు ఎక్సైజ్, ఫారెస్టు సిబ్బందిని భద్రతలో వినియోగించనున్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల నుంచి వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశారు. ఎక్కడైనా రీపోలింగ్ అవసరమైతే మరుసటి రోజున నిర్వహిస్తారు. ఈనెల 13వ తేదీ ఉదయం 8 గంటల నుంచి ఓట్లు లెక్కించి ఫలితాలను ప్రకటిస్తారు.ఏ పార్టీ నుంచి ఎంతమంది పోటీచేస్తున్నారంటే : రాష్ట్రవ్యాప్తంగా 2982 వార్డుల్లో 12,930 మంది భవితవ్యం తేలనుంది. రాష్ట్రవ్యాప్తంగా 22,519 మంది అభ్యర్థులు 29,742 నామినేషన్లు వేశారు. అయితే నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ తర్వాత 12,944 మంది బరిలో మిగిలారు. అందులో రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది మున్సిపాల్టీలు, రెండు కార్పొరేషన్లలో 14 మంది అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పన్నెండు మంది కాంగ్రెస్ ఇద్దరు బీఆర్ఎస్ అభ్యర్థులు ఏకగ్రీవాలు సాధించారు. కోదాడ మున్సిపాల్టీలో ముగ్గురు వికారాబాద్‌లో ఇద్దరు ఎన్నిక లేకుండానే కౌన్సిలర్లయ్యారు. మహబూబ్‌నగర్, కరీంనగర్ కార్పొరేషన్‌లలో ఒకరు చొప్పున ఏకగ్రీవమయ్యారు. ఆలంపూర్, వికారాబాద్ మున్సిపాల్టీల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలవగా మిగతా 12 చోట్ల కాంగ్రెస్ నాయకులకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాల్టీలు, 7 కార్పొరేషన్లలోని 2,996 వార్డుల్లో కాంగ్రెస్ 2,948, బీఆర్ఎస్ 2,634, బీజేపీ 2,634 వార్డుల్లో పోటీలో ఉంది. రాష్ట్రంలోని అన్ని వార్డుల్లో కలిపి 2,786 మంది ఇండిపెండెంట్లు బరిలో నిలిచారు. ఆమ్ ఆద్మీ పార్టీ 38, బీఎస్పీ 213, సీపీఎం 128, ఎంఐఎం 282, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ 288, సీపీఐ 168, జనసేన 332 స్థానాల్లో పోటీలో ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు యాబైరెండున్నర లక్షల మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో పురుషుల కంటే మహిళ ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. 32 జిల్లాల్లోని 7 కార్పొరేషన్లు, 116 కార్పొరేషన్లలోని 2,996 వార్డుల్లో కలిపి పురుష ఓటర్లు 25 లక్షల62 వేల 369 ఉండగా మహిళలు 2680014 మంది, థర్డ్‌జెండర్లు 640 ఓటర్లు ఉన్నట్లు ఎస్ఈసీ వెల్లడించింది. మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో 52 లక్షల 43023 మంది ఓటర్లు ఉన్నారు.



## హోంగార్డు కుటుంబానికి రూ. 34 లక్షల బీమా అందజేత


**టీ మీడియా, ఫిబ్రవరి 9, హైదరాబాద్ :**
విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మృతి చెందిన హోంగార్డు కుటుంబానికి పోలీస్ శాఖ, యాక్సిస్ బ్యాంక్ సంయుక్తంగా బీమా పరిహారాన్ని అందజేశాయి. రాచకొండ కమిషనరేట్ పరిధిలో హోంగార్డుగా విధులు నిర్వహించిన ఎం. వెంకటేశ్ ( గతేడాది ఏప్రిల్ 27న జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు.హోంగార్డు విభాగంతో యాక్సిస్ బ్యాంక్కు దుర్చుకున్న ఒప్పందం ప్రకారం, వేతనం అకౌంట్ కలిగిన సిబ్బందికి వర్తించే ప్రమాద బీమా సౌకర్యం కింద రూ. 34 లక్షల పరిహారం మంజూరైంది. ఈ సందర్భంగా డిజిపి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అడిషనల్ హోంగార్డ్స్ డీజీపీ స్వాతి లక్రా చేతుల మీదుగా చెక్కును మృతుడి భార్య కొడిగంటి స్వాతికి అందజేశారు.ఈ సందర్భంగా స్వాతి లక్రా మాట్లాడుతూ మృతి చెందిన హోంగార్డు కుటుంబానికి పోలీసు శాఖ తరపున ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. విపత్కర సమయంలో బాధిత కుటుంబానికి సకాలంలో ఆర్థిక సాయం అందించిన యాక్సిస్ బ్యాంక్ యాజమాన్యాన్ని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో యాక్సిస్ బ్యాంక్ వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, బ్యాంక్ ప్రతినిధులు, హోంగార్డ్ రీజియన్ కమాండెంట్ వెంకటేశ్వర్లు, ఏవో సాయి కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉగ్రవాద నిందితుడు అబ్దుల్ రెహమాన్.. జైలులో హత్య

**టీ మీడియా, ఫిబ్రవరి 9, చండీగఢ్:**



ఉగ్రవాద నిందితుడు అబ్దుల్ రెహమాన్ జైలులో హత్యకు గురయ్యాడు. ఒక ఖైదీ పదునైన ఆయుధంతో అతడి తలపై కొట్టి చంపాడు. జమ్ముకశ్మీర్‌కు చెందిన ఆ ఖైదీని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. హర్యానాలోని ఫరిదాబాద్ జిల్లా జైలులో ఈ సంఘటన జరిగింది. ఉత్తరప్రదేశ్‌లోని మిల్కీపూర్‌కు చెందిన 20 ఏళ్ల అబ్దుల్ రెహమాన్, అయోధ్యలో ఉగ్రదాడికి కుట్ర పన్నినట్లు భద్రతా సంస్థలు ఆరోపించాయి. 2025 మార్చి 2న గుజరాత్, హర్యానా స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందాలు సంయుక్త ఆపరేషన్‌లో అతడ్ని అరెస్ట్ చేశారు. హ్యాండ్ గ్రెనేడ్లతో పాటు అయోధ్యపై దాడి కుట్రకు సంబంధించిన వీడియో ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు.కాగా, ఆదివారం రాత్రి ఫరిదాబాద్ జిల్లా జైలులో ఉన్న అబ్దుల్ రెహమాన్‌పై తోటి ఖైదీ దాడి చేశాడు. పదునైన ఆయుధంతో అతడి తలపై కొట్టాడు. తీవ్రంగా గాయపడిన అతడిని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు.మరోవైపు ఉగ్రవాద నిందితుడు అబ్దుల్ రెహమాన్‌ను హత్య చేసిన జమ్ముకశ్మీర్‌కు చెందిన ఖైదీ అరుణ్ చౌదరిని అరెస్ట్ చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. అతడ్ని ఎందుకు హత్య చేశాడు అన్నది ప్రశ్నిస్తున్నట్లు చెప్పారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. జైలులో భద్రతా లోపాలపైనా దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.




## లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**టీ మీడియా, ఫిబ్రవరి 9, ముంబాయి:**
దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. దీనికి కారణం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన క్యూ3 ఫలితాలు విడుదల చేసిన తర్వాత బలమైన లాభాలు. భారతదేశం-యుఎస్ వాణిజ్య రంగంలో సానుకూల పరిణామాలు పెట్టుబడిదారుల సెంటిమెంట్‌కు మరింత మద్దతు ఇచ్చాయి. ముగింపు సమయానికి సెన్సెక్స్ 485.35 పాయింట్లు పెరిగి 84,065.75 వద్ద, నిఫ్టీ 173.60 పాయింట్లు పెరిగి 25,850 పాయింట్ల పైన స్థిరపడింది.విస్తృత మార్కెట్లు కూడా బలమైన జోరును ప్రదర్శించాయి. నిఫ్టీ మిడ్-క్యాప్ ఇండెక్స్ 1.58 శాతం పెరగగా, నిఫ్టీ స్మాల్-క్యాప్ ఇండెక్స్ 2.64 శాతం ఎగబాకింది. ఇది అన్ని రంగాలలో విస్తృత ప్రాతిపదికన కొనుగోళు జరిగినట్లు ప్రతిబింబిస్తోంది. బీఎస్ఈలో, ఎస్‌బీఐ 7.57 శాతం పెరిగి అగ్రగామిగా నిలిచింది. టైటాన్, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా స్టీల్ మరియు ఎటర్నల్ ఇతర ముఖ్యమైన లాభపడిన వాటిలో ఉన్నాయి. దీనికి విరుద్ధంగా, పవర్ గ్రిడ్, ఎన్‌టిపిసి, ఐసిఐసిఐ బ్యాంక్ మరియు ఐటిసి ప్రధానంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి.న్ని రంగాలలో విస్తృత ప్రాతిపదికన కొనుగోళ్లు జరిగినట్లు ప్రతిబింబిస్తోంది. బీఎస్ఈలో, ఎస్‌బీఐ 7.57 శాతం పెరిగి అగ్రగామిగా నిలిచింది. టైటాన్, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా స్టీల్ మరియు ఎటర్నల్ ఇతర ముఖ్యమైన లాభపడిన వాటిలో ఉన్నాయి. దీనికి విరుద్ధంగా, పవర్ గ్రిడ్, ఎన్‌టిపిసి, ఐసిఐసిఐ బ్యాంక్ మరియు ఐటిసి ప్రధానంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి.

## స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానానికి విపక్షాల యోచన

**(మొదటిపేజీ తరువాయి..)**
సమాచారం తనకు అందిందని ఆరోజున స్పీకర్ అన్నారు. ఈ రెండు అంశాలను తీవ్రంగా పరిగణిస్తున్న విపక్షాలు స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం.

**మరో నాలుగు కారణాలూ ఉన్నాయ్**
స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టే దిశగా విపక్షాలు యోచించడానికి దారితీసిన మిగతా అంశాలను చూద్దాం. ఇందులో “20 రోజుల నోటీసు” నిబంధన కీలకమైంది. గతంలో లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయం (క్వశ్చన్ అవర్)లో ప్రభుత్వ సమాధానాలను పొందేందుకు కేంద్ర మంత్రులకు కనిష్ఠంగా 10 రోజులు ముందు, గరిష్ఠంగా 21 రోజుల ముందు ప్రశ్నలను ఇచ్చే ఛాన్స్ ఎంపీలకు ఉండేది. అయితే పార్లమెంటరీ నిబంధనల సవరణలో భాగంగా 21 రోజుల గరిష్ఠ పరిమితిని పూర్తిగా ఎత్తేశారు. క్వశ్చన్ అవర్‌లో ప్రభుత్వ సమాధానాలు పొందేందుకు, సంబంధిత మంత్రులకు కనీసం 15 రోజుల ముందస్తు నోటీసును ఎంపీలు ఇవ్వాలనే కొత్త రూల్‌ను తాజాగా అమల్లోకి తెచ్చారు. దీన్ని విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. లోక్‌సభలో నిరసన తెలిపిన విపక్ష మహిళా ఎంపీలను వారి పేర్లతో స్పీకర్ పిలవడం, 8 మంది ప్రతిపక్ష ఎంపీలను సభ నుంచి సస్పెండ్ చేయడం, అధికార పక్ష ఎంపీలకు ప్రత్యేక హక్కులను ఇవ్వడం వంటి స్పీకర్ ఓంబిర్లా నిర్ణయాలకు నిరసనగా ఆయనపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు విపక్షాలు రెడీ అవుతున్నట్లు తెలిసింది.

**పార్లమెంటులో కాంగ్రెస్ గుండాగిరి చేస్తోంది**
కిరణ్ రిజిజుకాంగ్రెస్ ఎంపీలే లోక్‌సభ కార్యకలాపాలను అడ్డుకుంటున్నారని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మండిపడ్డారు. కొందరు కాంగ్రెస్ ఎంపీలు నేరుగా స్పీకర్ ఓంబిర్లా ఛాంబర్‌లోకి దూసుకెళ్లారని, వాళ్లంతా ఉద్దేశపూర్వకంగానే ఇదంతా చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విపక్ష ఎంపీల వ్యవహార శైలిని ఖండించడానికి కొన్ని పదాలు సరిపోవన్నారు. స్వయంగా కాంగ్రెస్ అగ్రనేతే స్వీయ నియంత్రణలో లేనప్పుడు, లోక్‌సభ స్పీకర్ ఏది చేస్తే అదే కరెక్టు అవుతుందని రిజిజు తేల్చి చెప్పారు.కాంగ్రెస్ ఎంపీల ప్రవర్తన సరిగ్గా లేనందు వల్లే, ఫిబ్రవరి 5న సభకు రావొద్దని ప్రధానికి లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా సూచించారని కిరణ్ రిజిజు తెలిపారు. ఫిబ్రవరి 5న సాయంత్రం ప్రధాని మోదీ సభలోకి వచ్చాక, ఆయన చేతిలోని పేపర్లను లాక్కోవాలని కాంగ్రెస్ ప్లాన్ చేసిందని కేంద్ర మంత్రి ఆరోపించారు. పార్లమెంటు అనేది గుండాగిరి చేయాల్సిన ప్లేస్ కాదని, కానీ కాంగ్రెస్ అదే చేసిందని, అందువల్లే తాము కఠినంగా స్పందించామన్నారు. ప్రతిదానికి ఒక లిమిట్ అనేది ఉంటుందని కిరణ్ రిజిజు తేల్చి చెప్పారు. కాంగ్రెస్ ఎంపీల వల్ల ఇతర పార్టీల ఎంపీలు విలువైన సభా సమయాన్ని నష్టపోతున్నారని, దీనికి కాంగ్రెస్ పార్టీయే జవాబుదారీగా నిలవాలని ఆయన తెలిపారు. కేవలం రాహుల్ గాంధీ మొండితనం వల్లే లోక్‌సభ కార్యకలాపాలు స్తంభించాయని విమర్శించారు.మాపై నిరాధార ఆరోపణలు చేశారు’ స్పీకర్‌కు కాంగ్రెస్ మహిళా ఎంపీల లేఖఇదిలా ఉండగా, కాంగ్రెస్ పార్టీకి చెందిన మహిళా ఎంపీలు సోమవారం రోజు లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాకు ఓ లేఖ రాశారు. అధికార పార్టీ బీజేపీ ఒత్తిడి వల్ల కాంగ్రెస్‌కు చెందిన మహిళా ఎంపీలపై స్పీకర్ ఓంబిర్లా నిరాధారణ, తప్పుడు ఆరోపణలు చేశారని ఆ లేఖలో వారు ప్రస్తావించారు. స్పీకర్ చేసిన ఆరోపణలు విపక్ష మహిళా ఎంపీల పరువుకు నష్టం కలిగించేలా ఉన్నాయని తెలిపారు. ప్రత్యేకించి కాంగ్రెస్ మహిళా ఎంపీలను లక్ష్యంగా చేసుకొని ఈ తరహా ఆరోపణలు చేశారని వారు పేర్కొన్నారు. విపక్ష ఎంపీల పార్లమెంటరీ హక్కులను కాలరాసేలా స్పీకర్ ఓంబిర్లా వ్యవహరిస్తున్నారని ఆ లేఖలో ఎంపీలు ఆరోపించారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నవారు ఇలా చేయడం సరికాదన్నారు.

## 12న సమ్మెకు దూరంగా ఉండాలి

- మందమర్రి జీఎం రాధాకృష్ణ

**టీ మీడియా, ఫిబ్రవరి 9,బెల్లంపల్లి:**



దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సింగరేణిలో 12 న కార్మిక సంఘాలు తలపెట్టిన సమ్మెకు కార్మికులు దూరంగా ఉండాలనీ మందమర్రి జిఎం జీఎం ఎన్ రాధాకృష్ణ కోరారు. సోమవారం జి.ఎం కార్యాలయంలో ఒకరోజు సమ్మెకు సంబంధించి ఏరియా అధికారులతో సమీక్ష సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొన్ని కార్మిక సంఘాలు ఈ నెల 12 వ తేదీన తలపెట్టిన ఒకరోజు సమ్మెకు దూరంగా ఉండాలని అన్నారు. విధులకు హాజరై విధులకు హాజ రై లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని కోరారు.కొన్ని జాతీయ కార్మిక సంఘాలు తలపెట్టిన సమ్మె డిమాండ్లలో అత్యధికం సింగరేణి కార్మికులకు సంబంధించినవే కావని పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం తీర్చగలిగినవి కూడా కావనీ స్పష్టం చేశారు. సింగరేణి సంస్థ పరిధిలోని సమస్యలు ఉంటే చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం కలదనీ, సింగరేణి కార్మికులు ఈ సమ్మెలో పాల్గొనవలసిన అవసరం ఉందా? ఆలోచించాలని కోరారు. వివిధ కారణాల వలన ఈ ఆర్థిక సంవత్సరం, నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి ఓవర్ బర్డెన్ తొలగింపులో కొంత వెనుకబడి ఉన్నామని, ఈ సమయంలో లక్ష్యసాధనకు ప్రతీ రోజు సాధించే ఉత్పత్తి కూడా ఎంతో తోడ్పాటునందిస్తుందనున్నారు.నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరగడానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి సాధించి, రవాణా చేస్తూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ తెలిపారు. ఒక్కరోజు సమ్మె చేస్తే,కంపెనీకి కలిగే ఉత్పత్తి నష్టం విలువ రూ.77 కోట్ల వరకు ఉంటుందన్నారు. అలాగే కార్మికులు కోల్పోయే వేతనాలు సుమారు రూ.12 కోట్లు ఒక్క రోజు ఉత్పత్తి నష్టం --2.20 లక్షల టన్నులు ఉంటుందని చెప్పారు. గత ఆర్థిక సంవత్సరం 2024-25లో 69.01 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, 65.27 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా జరిగినదన్నారు. లాభాల బోనస్, పిఎల్ఆర్ బోనస్లు ఉద్యోగులకు చెల్లించడం జరిగినదనీ తెలిపారు.ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు మనం సుమారు 49 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించామనీ, మిగిలిన 23 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని లక్ష్య సాధనకై ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన రెండు నెలలు ప్రతీ రోజు శ్రమించాల్సి ఉందనీ గుర్తు చేశారు. కనుక 12వ తేదీన తలపెట్టిన సమ్మెకు దూరంగా ఉండి, విధులు నిర్వహించాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఎస్ఓ టు జిఎంజిఎల్ ప్రసాద్, ఖఖఉజ ప్రాజెక్టు ఆఫీసర్ మల్లయ్య, ఏరియా ఇంజనీర్ జుడవీ బాలాజీ భగవతి జ, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఖాదీర్, మందమర్రి ఏరియా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




## మైనర్ విద్యార్థిని ట్రాప్

- పెళ్లి చేసుకున్న ఉపాధ్యాయుడు

**టీ మీడియా, ఫిబ్రవరి 9,ఘట్ కేసర్:**
మేడ్చల్ జిల్లా, ఘట్ కేసర్ సర్కిల్, పోచారం డివిజన్ అన్నోజిగూడలోని శ్రీ చైతన్య పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్పించి విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దాల్సిన గురువే కీచకుడిగా మారాడు. తన దగ్గర చదువుకుంటున్న మైనర్ బాలికపై కన్నేసి, ప్రేమ పేరుతో వంచించి, రహస్యంగా పెళ్లి చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శ్రీచైతన్య పాఠశాల యాజమాన్యం ఈ విషయాన్ని గోప్యంగా ఉంచేందుకు ప్రయత్నించినప్పటికీ, నిజం ఎక్కువ రోజులు దాగదు కాబట్టి అసలు విషయం బయటపడింది.

**అసలు ఏం జరిగింది**
పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నోజిగూడ ఎల్ఐజీ కాలనీ మార్గంలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో పర్రే మైటీన్ (27) భౌతిక శాస్త్రం ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. అదే పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఓ మైనర్ విద్యార్థినిని అతను తన మాటలతో ట్రాప్ చేశాడు. ఈ క్రమంలోనే ఆ బాలికకు మాయమాటలు చెప్పి రహస్యంగా పెళ్లి చేసుకున్నాడు. ఇంట్లో ఉన్న సమయంలో విద్యార్థిని మెడలో పసుపు తాడు (తాళి) ఉండటాన్ని గమనించిన తల్లి ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురైంది.కూతురిని గట్టిగా నిలదీయగా, తన ఫిజిక్స్ టీచర్ పర్రే మైటీన్ తనను పెళ్లి చేసుకున్నాడని అసలు నిజం ఒప్పుకుంది. దీంతో కంగుతిన్న తల్లిదండ్రులు తక్షణమే పాఠశాల ప్రిన్సిపల్‌ను ఆశ్రయించారు. తల్లిదండ్రుల నిలదీతతో మొదట తనకు ఏమీ తెలియదని ప్రిన్సిపల్ బుకాయించే ప్రయత్నం చేశారు. అయితే, సదరు ఉపాధ్యాయుడిని పిలిపించి అడగగా, అవును, నేను ఆమెను ఇష్టపడి పెళ్లి చేసుకున్నాను అని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చాడు. విషయం బయటకు పొక్కితే పాఠశాల పరువు పోతుందని భావించిన యాజమాన్యం, గోప్యంగా ఉంచుతూనే నిందితుడిని పోలీసులకు అప్పగించారు.బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడు పర్రే మైటీన్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నమ్మకంతో చదువు కోసం పంపిస్తే, కూతురి జీవితాన్ని నాశనం చేశాడు. ఇటువంటి కీచక గురువులకు కఠిన శిక్ష పడాలి” అని బాధితురాలి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. విద్యాసంస్థల్లో విద్యార్థినుల భద్రతపై ఈ ఘటన మరోసారి చర్చకు దారితీసింది. యాజమాన్యం ఇలాంటి విషయాలను దాచిపెట్టడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



## అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

**టీ మీడియా, ఫిబ్రవరి 9,ఉప్పల్:**
ఉప్పల్ నియోజవర్గంలోని నాచారం డివిజన్లో నాలుగు కోట్ల 66 లక్షల రూపాయల అభివృద్ధి పనులను సోమవారం రోజున స్థానిక కార్పోరేట్ శాంతి సాయి జెన్ తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి తన ధ్యేయమని ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అనంతరం హెచ్ఎంటి నగర్ లోని పెద్ద చెరువును ఆయన పరిశీలించారు. త్వరలోనే నాచారంలో దోమల సమస్యకు పరిష్కరిస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ సూరజ్ వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ నాయకులు సాయి జన్ శేకర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.